:: “ సుందరకాండ పఠనం ” - శ్రీ అన్నమయ్య సంకీర్తన :: 15.03.2021 ::

**01.** పల్లవి : అంతయు నీవే హరి పుండరీకాక్ష ।
చెంత నాకు నీవే శ్రీ రఘురామా ॥ ॥ అంతయు ॥

**02.** చరణం : కులమును నీవే గోవిందుడా, నా- ।
కలిమియు నీవే కరుణానిధీ ।
తలపును నీవే ధరణీధరా, నా- ।
నెలవును నీవే నీరజనాభా ॥ ॥ అంతయు ॥

**03.** చరణం : తనువును నీవే దామోదరా, నా- ।
మనికియు నీవే మధుసూదనా ।
వినికియు నీవే విట్ఠలుడా, నా- ।
వెనక ముందు నీవే విష్ణు దేవుడా ॥ ॥ అంతయు ॥

**04.** చరణం : పుట్టుగు నీవే పురుషోత్తమా, కొన ।
నట్ట నడుము నీవే నారాయణా ।
ఇట్టె శ్రీ వేంకటేశ్వరుడా నాకు ।
నెట్టన గతి ఇంక నీవే నీవే ॥ ॥ అంతయు ॥

- - -